RNI-TELTEL/2017/72695

17 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :163

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## పవన్ కల్యాణ్! మోదీకి చెబుతాం.. డాడీకి చెబుతామంటూ పిల్ల చేష్టలేంటి?

ఎర్రమట్టి దిబ్బలకు సంబంధించి ఆరోపణలపై ఘాటుగా స్పందించిన మంత్రి

ఎర్రమట్టి దిబ్బల్లో ఏదో జరిగిపోతోందని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమన్న మంత్రి

ప్రతిపక్ష నేతగా నిర్మాణాత్మక సూచనలు చేయాలని హితవు



వివరాలు 2లో..

## గూగుల్, ఇన్ఫోసిస్ కంపెనీలను కూడా ఇక్కడికి తీసుకు వస్తాం



వివరాలు 2లో..

తెలంగాణ ప్రజలు ఇప్పుడు కారు, కేసీఆర్ గురించే ఆలోచిస్తున్నారన్న కవిత

ప్రతి కులానికి ఆత్మగౌరవ భవనం నిర్మించామని వెల్లడి

బోధన్‌లో బీడీ కార్మికులకు పెన్షన్ ఇచ్చామన్న ఎమ్మెల్సీ

రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించిన ఎమ్మెల్సీ కవిత

# చంద్రబాబుది దిక్కుమాలిన విజన్

- వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ మంత్రి పేర్ని నాని
- విజన్ 2047 అంటూ చంద్రబాబు కొత్తరాగం మొదలుపెట్టారు
- ఆవగింజంత కూడా సిగ్గులేని వ్యక్తి చంద్రబాబు
- ప్రాజెక్టుల సందర్శన అంటూ చంద్రబాబు హడావుడి చేస్తున్నారు.
- విజన్ పబ్లిసిటీ తప్ప చంద్రబాబుకు విజన్ ఉందా?
- విద్యా రంగాన్ని ఒక్కసారైనా బాబు పట్టించుకున్నాడా?
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదల నుంచి డబ్బులు తీసుకున్న విజన్ చంద్రబాబుది
- టీడీపీ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో యూజర్ ఛార్జీలు వసూలు చేశారు
- 108, 104, ఆరోగ్య శ్రీ మహానేత వైయస్ఆర్ విజన్
- మూడేళ్లలోనే వైయస్ జగన్ రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం



హైదరాబాద్(శుభ తెలంగాణ): గతంలో విజన్ 2020 అన్నారు..ఇప్పుడు విజన్ 2047 అంటున్నాడు. చంద్రబాబుది దిక్కుమాలిన విజన్ అంటూ వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. చంద్రబాబు 2020 విజన్ ఏమైందని ప్రశ్నించారు. అటకెక్కిందా అని ధ్వజమెత్తారు. చంద్రబాబు విజనరీ ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేకపోయాడని విమర్శించారు. కనీసం కుప్పానికైనా నీళ్లు ఇచ్చావా అని నిలదీశారు. ప్రభుత్వ స్కూళ్లకు తాళం వేయడమే చంద్రబాబు విజన్ అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదల నుంచి డబ్బులు వసూలు చేయడం బాబు దిక్కుమాలిన విజన్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీలు తగ్గించమంటే కాల్పులు జరిపించిన ఘనుడు చంద్రబాబు..విజన్ పబ్లిసిటీ తప్ప చంద్రబాబుకు విజన్ ఉందా అని ప్రశ్నించారు. బుధవారం తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పేర్ని నాని మీడియాతో మాట్లాడారు.

**విజన్ పేరుతో కాలజ్ఞానం!:**

- విజన్ - 2047 అనే కాగితాల కట్టలను ప్రజలపై చిమ్మి చంద్రబాబు కాలజ్ఞానం చెప్తున్నాడు.
- ఆ విజన్ ద్వారా తెలుగు ప్రజలను ప్రపంచ పటంలో నిలపడమే ఆయన లక్ష్యం అట.
- తెలుగుదేశం పార్టీకి అధికారం ఇస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని చంద్రబాబు తన విజన్ ద్వారా చెబుతున్నాడు.
- ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ఆయన సీఎంగా ఉన్నప్పుడు, విద్యుత్ చార్జీలు

వివరాలు 2లో..

# ఓట్ల వేట !..

## సర్కారు మార్క్ పోలరైజేషన్

గృహలక్ష్మి కింద రూ. 3 లక్షలు

బీసీ బంధు కింద రూ. 1 లక్ష

రుణమాఫీ పూర్తిగా అమలు

ఆర్టీసీ ఉద్యోగుల విలీన ప్రక్రియ

సర్కారు జాగాలు అమ్మి.. వైన్స్ టెండర్లు ముందస్తుగా పెట్టి..

పైసల్లేకున్నా పడరాని పాట్లు

ప్రతిపక్షాల దూకుడుకు బ్రేక్ వేసే వ్యూహం

మరిన్ని కొత్త పథకాల అమలుకు కసరత్తు



హైదరాబాద్(శుభ తెలంగాణ): నాలుగు నెలల ముందే సర్కారు ఓట్ల వేట షురూ చేసింది. కొత్త పథకాలతో వివిధ వర్గాలను ఆకట్టు'కొనేందుకు'సరికొత్త వ్యూహాలకు పదును పెట్టింది. ఖాళీగా ఉన్న ఖజానాను నింపుకొనేందుకు భూములను అమ్ముతోంది.. మూడు నెలల ముందస్తుగానే వైన్స్ టెండర్లు నిర్వహించి ఆ సొమ్మును కొత్త స్కీములకు డైవర్ట్ చేస్తోంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కొత్త పథకాలు.. రకరకాల స్కీములతో ప్రజలను ఆకట్టుకొనే వ్యూహంతో ముందుకు సాగే కేసీఆర్ ఈ సారీ అదే పంథాను ఎంచుకున్నారు. బీసీ వర్గాలను ఆకట్టుకొనేందుకు బీసీ బంధు పథకం కింద దరఖాస్తులు స్వీకరించారు. ఒక్కో కుటుంబానికి రూ. లక్ష సాయం అందించారు. ఈ పథకానికి భారీగా దరఖాస్తులు వచ్చాయి. ప్రతి సెగ్మెంట్ లో కొందరి ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. అందరికీ సాయం అందిస్తామని, మిగతా వారికి విడతల వారీగా ఇస్తామని ఎమ్మెల్యేలు, మంత్రులు చెబుతున్నారు. లబ్ధి పొందిన వారు.. దరఖాస్తు చేసుకొని సాయం కోసం ఎదురు చూస్తున్న వారి ఓట్లను తమ ఖాతాలో వేయించుకొనే ప్లాన్ ఇందులో స్పష్టంగా కనిపిస్తోందనే చర్చ సాగుతోంది.

**వన్ షాట్ టు బర్డ్స్**

డబుల్ బెడ్రూం ఇండ్లు అందించలేదన్న విమర్శను తట్టుకోవడంతోపాటు సొంతింటి కలను సాకారం చేసుకోవాలనుకునే వారిని ఆకట్టుకునేందుకు సర్కారు తన ఒరలోంచి తీసిన సరికొత్త స్కీం గృహ లక్ష్మి. సొంత జాగా ఉండి.. ఇండ్లు కట్టుకోలేని వారికి రూ. 3 లక్షల సాయం అందించేందుకు సర్కారు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది. డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం, కేటాయింపును బ్యాలెన్స్ చేసుకునేందుకు ఈ పథకం మాస్టర్ పీస్ లా పనిచేస్తుందని గులాబీ పెద్దలు భావిస్తున్నారు. ఒక్కో గ్రామం నుంచి వందల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. మూడు దశల్లో అందించే

వివరాలు 2లో..

## తెలంగాణ ఎన్నికలపై మోదీ-షా గురి!



అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహంపై కసరత్తు

సమావేశమైన బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ

సంప్రదాయానికి భిన్నంగా ఎన్నికల షెడ్యూల్‌కు ముందే భేటీ

తెలంగాణతోపాటు ఎన్నికలు జరిగే ఇతర రాష్ట్రాలపై సమీక్ష

పార్టీ కేంద్ర నాయకత్వం కీలక పాత్ర పోషించాలని నిర్ణయం

వివరాలు 2లో..

## చంద్రబాబు గారూ! బీకాంలో ఫిజిక్స్ పెట్టాలని కేంద్రానికి లేఖ రాయండి


### విజయసాయిరెడ్డి వ్యంగ్యం

కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులు చేయించడమే కాక లేఖలు రాయడం మీకే చెల్లు అని విమర్శ

2024 తర్వాత భవిష్యత్తే లేని టీడీపీ 2047కు విజన్ డాక్యుమెంట్ ఎలా విడుదల చేస్తోందని ప్రశ్న

శపిస్తే నిజం కావడానికి చంద్రబాబు ఏమైనా దేవుడా? మునీశ్వరుడా? అని చురకలు

వివరాలు 2లో..



## కోకాపేటలో ఎకరా రూ.100 కోట్లు ఉంటే.. మీకు గజం 100 రూపాయలా..

బీఆర్ఎస్ ఆఫీసులకు స్థల కేటాయింపుపై హైకోర్టులో వాదనలు

34 ఎకరాల్లో భవనాలు కట్టారు

16 వారాలుగా కౌంటర్ వేయలే

పిటిషనర్ తరఫు న్యాయవాది

విచారణ 3 వారాలకు వాయిదా



హైదరాబాద్(శుభ తెలంగాణ): బీఆర్ఎస్ ఆఫీసులకు కారుచౌకకు స్థలాల కేటాయింపుపై దాఖలైన పిటిషన్ పై బుధవారం (ఆగస్టు 16న) హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో సీఎం కేసీఆర్ ఐదో ప్రతివాదిగా ఉన్నారు. కోకాపేటలో రూ. 100 కోట్లకు ఎకరం జాగా అమ్ముతున్న ప్రభుత్వం అధికార పార్టీకి మాత్రం చదరపు గజం జాగాను కేవలం రూ. 100 కే కేటాయించిందని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు.

హైదరాబాద్ తో పాటు జిల్లా కేంద్రాల్లో కలిసి మొత్తం 34 ఎకరాల స్థలాన్ని పార్టీ ఆఫీసుల కోసం తీసుకున్నారని తెలిపారు. ఆ స్థలాల్లో ఆఫీసులు కూడా నిర్మించారని పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రభాకర్ న్యాయస్థానానికి విన్నవించారు. ఈ కేసులో 16 నెలలుగా ప్రభుత్వం కౌంటర్లు దాఖలు చేయడం లేదని తెలిపారు. ఇరు వర్గాల వాదనలు నమోదు చేసుకున్న కోర్టు కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కేసు విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

# చంద్రబాబుది దిక్కుమాలిన విజన్

- మొదటి పేజీ తరువాయి

తగ్గించమని కోరితే హైదరాబాద్ నడిబొడ్డున ముగ్గురిని కాల్చి చంపారు.

జు అలాంటి వ్యక్తి తాను అధికారంలోకి వస్తే, విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని చెబుతున్నాడు. మనల్ని నమ్మమంటున్నాడు.

జు 2014లో రూ.20 వేల కోట్లు ఉన్న విద్యుత్ శాఖ అప్పులను రూ.80 వేల కోట్లకు తీసుకెళ్లిన ఈ పెద్దమనిషి విద్యుత్ చార్జీలు తగ్గిస్తాడట.

జు రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తానని ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి గారు చెప్తే కరెంటు తీగలపై బట్టలు ఆరేసుకోవాలన్న విజనరీ చంద్రబాబు.

**'విజన్– 2020' తో బాబు చేసిందేమిటి?:**

జుమాట్లాడితే తనది 40 ఏళ్ల రాజకీయ జీవితం అని చెప్పే చంద్రబాబు, నాడు ఆర్భాటంగా ప్రకటించిన విజన్ – 2020తో పొడిచేసిందేమిటి?

- 1995లో ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి పార్టీని, పదవిని లాక్కున్నాక మెకన్సీ అనే వారితో ఒక పుస్తకం రాయించాడు. విజన్%--%2020 విజనరీ డాక్యుమెంటు విడుదల చేశాడు.
- వ్యవసాయం మీద ఆధారపడే కుటుంబాలను వేరే రంగాల్లోకి మళ్లించాలని, వారి సంఖ్య తగ్గించాలని తన విజన్ 2020లో చెప్పాడు.
- ఈ రాష్ట్రంలో ఈ రోజుకీ వ్యవసాయ ఆధారిత కుటుంబాలు 63 శాతం ఉంటే ఏం తగ్గించినట్లు..?
- చంద్రబాబు వ్యవసాయం దండగ అన్నాడంటే చినబాబుకు కోపం వస్తుంది...ఆధారం ఏమిటి అంటున్నాడు.
- మీ తండ్రి ఇచ్చిన విజన్ 2020 డాక్యుమెంటే దానికి ఆధారం. వ్యవసాయ రంగం మీద ఆధారపడ్డ వారిని తగ్గించాలంటే దాని అర్థం వ్యవసాయం దండగనే.
- నేటికీ భారతదేశంలో, ఏపీలో అత్యధిక జనాభా వ్యవసాయ ఆధారితం.
- మన రాష్ట్రం భారతదేశం మొత్తానికి ధాన్యాగారం అంటారు.

**ఇన్నేళ్లలో ఒక్క ప్రాజెక్టు అయినా కట్టావా?:**

- ఎన్టీఆర్ గొప్ప నాయకుడు అంటాడు. మరి ఎందుకు కుట్రలు చేసి ఆయన్ను కూల్చారు..?
- తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో, 14 ఏళ్లు సీఎం పదవిలో ఉన్నా.. రాష్ట్రంలో ఒక్కటంటే ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి చేశాడా?.
- నేను ఇది పూర్తి చేశాను అని ధైర్యంగా చెప్పగలడా..? ఇది చంద్రబాబుకు నా సవాల్.
- విజన్%--%2020 అయిపోయింది. ఇప్పుడు 2047 అట. ఉట్టికి ఎగరలేనమ్మ ఆకాశానికి ఎగురుతానన్నదట!.
- చివరకు నీ సొంత నియోజకవర్గం కుప్పానికి అయినా నీళ్లిచ్చావా బాబూ..? గాలేరు నగరిని గాలికి వదిలేసింది నువ్వు కాదా..?
- చిత్తూరుకే దిక్కు లేదు. ఇక రాష్ట్రానికి ఏం చేస్తాడనేది ప్రజలు ఆలోచించాలి.
- ఇప్పుడు సిగ్గు లేకుండా ప్రాజెక్టుల బాట పట్టావ్?. కనీసం బిడియం ఉండాలి కదా?.

**నీది పబ్లిసిటీ విజన్ మాత్రమే:**

- ప్రస్తుతం చంద్రబాబు వయసు 75 ఏళ్లు. ఇప్పుడు ఆయన విజన్ – 2047 అంటున్నాడు
- అప్పటికి ఆయన విజన్ ఉంటుందా?. జయంతి, వర్థంతులు ఉంటాయా అనేది భగవంతుడికే తెలియాలి.
- ప్రజలు నవ్వుకుంటారని కూడా గుర్తించకుండా ఇలాంటివన్నీ చెప్తున్నాడు.
- 14 ఏళ్లు సీఎంగా ఉన్న నీవు.. నీకంటూ చెప్పుకోవడానికి కనీసం ఒక్కటంటే ఒక్క పథకాన్ని అయినా అమలు చేశావా?.
- చంద్రబాబుది పబ్లిసిటీ విజన్ తప్ప.. ఆయనకు ఏ విజన్ లేదు.

**ప్రభుత్వ స్కూళ్ల మూత. బాబు విజన్:**

- విద్యా వ్యవస్థలో మీ దార్శనికత ఎక్కుడుంది..? ఏనాడైనా కనీసం ఒక్క ప్రభుత్వ స్కూల్‌ను అయినా బాగు చేద్దామని ఆలోచించావా..?
- చివరికి నారావారిపల్లెలోనైనా ప్రభుత్వ పాఠశాలను బాగు చేయాలని అనుకున్నావా బాబూ..
- మీ ఏలుబడి ఎన్ని ప్రభుత్వ పాఠశాలలు మూతవేశారు..? ఎన్ని ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లు మూతవేశారో గుర్తు తెచ్చుకోండి.
- మూతే మన విజన్..తాళాలు వేయడమే మన విజన్.
- నారాయణ, చైతన్య స్కూళ్ల ఎదుగుదల చూసి మురిసిపోయావు కానీ ఒక్క ప్రభుత్వ స్కూల్ వైపు చూశావా..? ఇదా విజనంటే..?
- చివరికి ప్రభుత్వ స్కూళ్లలో ఎలా పాఠాలు చెప్పాలో కూడా పర్యవేక్షణ నారాయణ సంస్థలకు అప్పజెప్పావ్..ఇది దిక్కుమాలిన విజన్ కాదా..?
- చదువుతో వ్యాపారం చేసే నారాయణకు ప్రభుత్వ బడులను అప్పజెప్పడం ఇంతకన్నా కిరాతకం ఇంకేముంటుంది..?
- విజన్ 2020 పూర్తి అయ్యేసరికి అక్షరాస్యతలో రాష్ట్రంలో లాస్ట్.. స్కూల్ డ్రాపవుట్స్‌లో నంబర్ వన్.

**ప్రభుత్వాసుపత్రుల్లో యూజర్ ఛార్జీలు!:**

- ప్రభుత్వాసుపత్రుల్లో పేదలకు వైద్యం చేరువ చేయాల్సింది పోయి చంద్రబాబు యూజర్ చార్జీల మోత మోగించాడు.
- పేదలు మందులు కొనుగోలు చేయాలన్నా డబ్బు పెట్టి కొనుగోలు చేసుకోవాల్సిందే.
- వైద్య పరీక్షలకు కూడా యూజర్ ఛార్జీల పేరుతో డబ్బులు దండుకున్న చరిత్ర చంద్రబాబు 2020 విజన్.
- దీన్ని దివాళాకోరు విజన్ కాదా..?
- 108 మీది కాదు..104 మీది కాదు.. ఆరోగ్య శ్రీ మీది కాదు. అవన్నీ డాక్టర్ వైఎస్సార్ విజన్.
- కాకిలాగా ఎన్నాళ్లు బతికితే ఏం ఉపయోగం..? 2047 వరకూ బతికాలా..?
- 2014--%19లో 108 లన్నీ షెడ్లలో పెట్టాడు..ఇది చంద్రబాబు మార్కు విజన్.
- 1540 కొత్త అంబులెన్స్‌లను కొని ప్రజలకు అందించడం నాటి వైఎస్సార్ కుమారుడు జగన్ గారి విజన్...
- కాంగ్రెస్ ప్రభుత్వం దిగే సరికి ఆరోగ్యశ్రీ కింద వెయ్యి జబ్బులు ఉంటే చంద్రబాబు ఒక్క జబ్బు కూడా పెంచలేదు.
- జగన్ గారు వచ్చాక 3600 జబ్బులకు వైద్యం చేయించేందుకు ఆరోగ్య శ్రీలో చేర్చారు.
- 2019లో జనం చీ కొట్టి నిన్ను ఇంటికి పంపేనాటికి ఆరోగ్యశ్రీ కింద రూ.900 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లిపోయాడు.
- ఇది ది గ్రేట్ చంద్రబాబునాయుడు విజన్.
- 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీ నిర్మాణం చేయలేదు.
- ఒక యువకుడు మూడేళ్లలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం మొదలు పెట్టి.. ఈ ఏడాది నుంచి 5 కాలేజీల్లో బోధన మొదలు పెడుతున్నాడు.
- వైద్యం పేదవానికి ఉచితంగా అందాలని డాక్టర్ల సంఖ్యను, ఆస్పత్రుల బెడ్‌ల సంఖ్యను పెంచారు.
- 53 వేల మంది సిబ్బందిని వైద్య ఆరోగ్యశాఖలో నియామకాలు చేశారు.
- 2020 సంకనాకి పోయింది...2047 మొదలెట్టాడు.

**ఆడబిడ్డల బంగారం వేలం:**

- 2047 విజన్ డాక్యుమెంటులో మహిళల సాధికారత కోసం చంద్రబాబు విజన్ ఏంటో చెప్పలేదు.
- 2014లో అధికారం కోసం మహిళలకు సంపూర్ణ డ్వాక్రా రుణమాఫీ అన్నాడు.
- బాబు వస్తే అప్పులు తీరిపోతాయి..బ్యాంకుల్లో బంగారం కూడా వదిలిస్తాడంటూ ప్రచారం చేసుకున్నాడు.
- చివరికి దేశంలో 2014%--%18 మధ్యలో అతి ఎక్కువగా బ్యాంకులు బంగారాన్ని వేలం వేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.
- 2047లో నంబర్ వన్ కాదు...ఇప్పటికే చాలా విషయాల్లో నంబర్ వన్‌గా నిలిపాడు.
- బ్యాంకుల్లో బంగారం వేలం వేయడంలో, డ్రాపవుట్స్‌లో నంబర్ వన్.
- 2019 నాటికి సకాలంలో చెల్లింపుల ద్వారా కేవలం 19 శాతం డ్వాక్రా సంఘాలు మాత్రమే ఏ, బీ గ్రేడుల్లో ఉన్నాయి.
- చంద్రబాబు మోసపూరిత హామీల వల్ల డ్వాక్రా మహిళలు అప్పులు కట్టకుండా వడ్డీలకు చక్రవడ్డీలై దారుణంగా మోసపోయారు.
- నేడు జగన్ గారు వచ్చిన తర్వాత 91 శాతం డ్వాక్రా సంఘాల ఏ, బీ గ్రేడ్ లలో ఉన్నాయి.
- మోసం దగా ఇదే చంద్రబాబు విజన్.

**నీ హయాంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చావ్?:**

- పరిపాలనలోనూ విజన్ 2020లో ప్రభుత్వ ఉద్యోగులను గణనీయంగా తగ్గించాలి..కాంట్రాక్టు ఉద్యోగుల సంఖ్యను పెంచాలనేది ఆయన విజన్ 2020.
- 1995 నుంచి 2019 వరకూ 14 ఏళ్ల పాటు నిరుద్యోగ యువతకు ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాల కల్పన చేశావో చెప్పు.
- ఉద్యోగాలు ఊడబెరికి, కాంట్రాక్టు ఉద్యోగులను పెంచాలనే దుర్మార్గమైన విజన్ చంద్రబాబుది.
- ఈ రోజు ప్రభుత్వ ఉద్యోగుల గురించి ఓట్ల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నాడు.
- అధికారంలో లేకపోతే మొసలి కన్నీరు..అధికారంలో ఉంటే మొదలపై ఎక్కి తొక్కడం ఆయనకు అలవాటు.
- ప్రభుత్వ ఉద్యోగులకు మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ అక్కర్లేదు అన్న విజన్ చంద్రబాబుదే.
- ప్రభుత్వ ఉద్యోగి చనిపోతే కారుణ్య నియాకం వద్దన్న విజన్ కూడా ఆయనదే.
- కనీసం పరిపాలన వికేంద్రీకరణ చేయాలనే విజన్ కూడా చంద్రబాబుకు లేదు.

# వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆస్తులపై విచారణ జరపాలంటూ ఈడీకి బక్క జడ్సన్ ఫిర్యాదు

**హైదరాబాద్** :వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పై బుధవారం (ఆగస్టు 16న) హైదరాబాద్ లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఫిర్యాదు చేశారు ఏఐసీసీ సభ్యులు, కాంగ్రెస్ నేత బక్క జడ్సన్. ఆరూరి రమేష్ ఎమ్మెల్యేగా పోటీ చేసే సమయంలో 2014, 2018లో ఎన్నికల కమిషన్ కు సమర్పించిన అఫిడవిట్ లో ఆస్తుల వివరాలు ఎలా పెరిగాయో విచారణ చేయాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత భూ కబ్జాలు చేస్తూ అక్రమంగా ఆస్తులు సంపాదించారని.. దీనిపై ఏసీబీ డైరెక్టర్ కూడా దర్యాప్తు జరపాలని కోరారు. ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పై గతంలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు చాలుసార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదన్నారు బక్క జడ్సన్. అందుకే ఎమ్మెల్యే రమేష్ ఆస్తులపై విచారణ జరిపించాలని ఈడీ డైరెక్టర్ ను ద

కోరానన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆస్తులు భూ కబ్జాలతో పెరిగిపోయాయని చెప్పారు బక్క జడ్సన్. నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు, నాలాలను ఆక్రమిస్తూనే.. పేద ప్రజల వ్యవసాయ అసైన్డ్ భూములపై కన్నేసి లాక్కుకుంటున్నాని ఆరోపించారు. వర్ధన్నపేట నుంచి గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన ప్రస్తుత మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

కూడా ఇదే మాదిరిగా అక్రమంగా ఆస్తులు సంపాదించారని బక్క జడ్సన్ ఆరోపించారు.

- 2014లో ఎన్నికల సందర్భంగా అఫిడవిట్ లో ఆరూరి ప్రకటించిన మొత్తం ఆస్తులు రూ.14 కోట్ల 84 లక్షలు
- 2018లో ఎన్నికల సందర్భంగా అఫిడవిట్ లో ఆరూరి ప్రకటించిన మొత్తం ఆస్తులు 28 కోట్ల 39 లక్షలు
- నాలుగేళ్లలో 100 శాతం ఆస్తుల విలువ ఎలా పెరిగిందని బక్క జడ్సన్ ప్రశ్నించారు.

# ఓట్ల వేట !..

- మొదటి పేజీ తరువాయి

సాయానికి త్వరలో లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేసి తొలివిడత సాయం అందించేందుకు ప్లాన్ చేస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న వారికీ ఇస్తామని ఆశచూపుతూ.. తొలివిడతలో కొందరి ఖాతాల్లో డబ్బులు జమ చేసి ఓట్లను మళ్లించుకునేందుకు ఈ పథకం రూరల్ లో బాగా వర్కవుట్ అవుతుందని గులాబీ పార్టీ భావిస్తోంది.

మాస్టర్ స్ట్రోక్.. రుణమాఫీ

నాలుగున్నరేండ్లుగా రైతులు ఆందోళనలు చేస్తున్నా.. ఎమ్మెల్యేలను అడ్డుకొంటున్నా.. పట్టించుకోని సర్కారు.. ఏక బిగిన రుణమాఫీ చేసేసింది. గ్రామాల్లో వస్తున్న వ్యతిరేకతను గ్రహించే ఖజానాలో డబ్బుల్లేకున్నా ఎట్టకేలకు అలా సర్దేసింది. దీంతో రైతు డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మరో అస్త్రాన్ని వెతుక్కోవాల్సి వచ్చింది. రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించింది. అయితే ఇప్పటికే రుణమాఫీ పొందిన రైతులను గ్రామాల్లో ప్రాక్టికల్ గా చూపుతూ.. ఉచిత కరెంటును అస్త్రంగా వాడుకొని.. మూడు గంటలు.. మూడు పంటల నినాదాన్ని తెరమీదకు తెచ్చే వ్యూహాన్ని అమలు చేయనుంది.

**ఆర్టీసీని అలా ఆకట్టుకున్నారు**

ఆర్టీసీ కార్మికుల సమ్మె సమయంలో రూట్ల ప్రైవేటైజేషన్ చేస్తామని, ఎట్టి పరిస్థితిలో ప్రభుత్వంలో విలీనం చేసుకొనే ప్రసక్తే లేదని, కార్మిక సంఘాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన సీఎం కేసీఆర్ అంతలోనే యూటర్న్ తీసుకున్నారు. ఆల్ ఆఫ్ సడన్ గా ఆర్టీసీ కార్మికులపై ప్రేమ కురిపించారు. గ్రామాలు, పేద, మధ్య తరగతిని ప్రభావితం చేయగలిగే శక్తి కండక్టర్లు, డ్రైవర్లకు ఉండటంతో వారి డౌన్.. డౌన్ అంటూ నినదించిన కార్మికులతోనే తన చిత్రపటాలకు పాలాభిషేకం చేయించుకున్నారు. అసెంబ్లీలో బిల్లును పాస్ చేసి వాళ్ల మెప్పును కూడగట్టుకున్నారు.

పైసల్లేకున్నా..

మొన్నటి వరకు ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి అందరికీ తెలిసిందే. ఇప్పుడు కొత్త పథకాలు ప్రవేశపెట్టే పరిస్థితికి వచ్చేందుకు ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా భారీగా ఆదాయాన్ని ఆర్జిస్తోంది. దీనికి తోడు నవంబర్ లో ముగియనున్న వైన్స్ షాపులకు ముందస్తు టెండర్లు నిర్వహిస్తుండటం గమనార్హం. ఎన్నికల సంవత్సరం కావడంతో భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. ఒక్కో దరఖాస్తుకు

రూ. 2 లక్షల ను ప్రభుత్వం వసూలు చేస్తోంది. వీటి ద్వారా ఇప్పటి వరకు భారీగానే ఆదాయం సమకూరింది. ఈ డబ్బులను పథకాలకు మళ్లిండచం ద్వారా ఓట్లను డబ్బాలో వేయించుకోవాలని సర్కారు యోచిస్తోంది. ఓట్లు రాలతాయా..? రైతు రుణమాఫీ, డబుల్ బెడ్రూం ఇండ్లు, ఉద్యోగాల భర్తీ తదితర అంశాలపై విమర్శలు చేసిన ప్రతిపక్షాలకూ సరికొత్త వ్యూహంతో కేసీఆర్ బ్రేకులు వేశారు. కానీ ఇప్పటికే గ్రామీణ ప్రజల్లో చైతన్యం వచ్చింది. రైతుబంధు, ఆసరా చర్చకు వచ్చినప్పుడు సర్కారు డబ్బులే కదా.. ఇంట్లోంచి ఇస్తున్నరా..? అంటూ ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన కొత్త పథకాల్లో లబ్ధి పొందిన వాళ్లు ఓట్లు వేస్తారా..? లేదా..? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## చంద్రబాబు గారూ! బీకాంలో ఫిజిక్స్ పెట్టాలని కేంద్రానికి లేఖ రాయండి

- మొదటి పేజీ తరువాయి

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి మరోసారి చురకలు అంటించారు. సామాజిక అనుసంధాన వేదిక ట్విట్టర్ ద్వారా మాజీ ముఖ్యమంత్రిపై విమర్శలు గుప్పించారు. చంద్రబాబు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయడంపై విజయసాయిరెడ్డి స్పందించారు. కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులు చేయించడమే కాకుండా కేంద్రానికి లేఖలు రాయడం మీకే చెల్లిందని విమర్శించారు.

'బీకామ్‌లో ఫిజిక్స్ పెట్టాలని, ఒలింపిక్స్‌లో గెలిస్తే నోబెల్ ప్రైజ్ ఇవ్వాలంటూ లెటర్స్ రాస్తే బాగుంటుందేమో ఆలోచించండి చంద్రబాబూ గారు! కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులు చేయించడమే కాకుండా మళ్లీ కేంద్రానికి లేఖలు రాయడం మీకే చెల్లింది' అని ట్వీట్ చేశారు. ఈ రోజు ఉదయం ఆయన రెండుమూడు ట్వీట్లు చేశారు.

'2024 తర్వాత భవిష్యత్తే లేని టీడీపీ 2047కు విజన్ డాక్యుమెంట్ ఎలా విడుదల చేస్తుందో. రెమిటెన్సెస్ కోసం ఎక్కువమంది యువతను విదేశాలకు పంపించాలనే ఆలోచన దేశ వ్యతిరేక చర్య అవుతుంది. మన దేశంలోనే ఉద్యోగాలు సృష్టించాలి. తద్వారా తెలుగువారంతా భారతదేశంలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉంటారు. వీరంతా దేశ అభివృద్ధికి తోడ్పడుతారు'ని మరో ట్వీట్‌లో పేర్కొన్నారు. అంతకుముందు చేసిన ట్వీట్‌లో 'చివరకు ఎంతకు దిగజారిపోయారు బాబుగారూ! రాజకీయంగా ఎదుర్కోలేక ఆ వ్యక్తే లేకపోతే బాగుండు అనే దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారు. భూమి పేలిపోయి అందులోకి ఆయన కూరుకుపోవాలా? పురాణగాథల్లో వలె శపిస్తే నిజమైపోవడానికి మీరేమైనా మునీశ్వరులా? దేవతలా?' అని చురకలు అంటించారు. 'విజన్ 2020 అని దేశమంతా తిరిగి స్వీయ ప్రగల్భాలు పలికినా 2004లో ప్రజలు చిత్తుగా ఓడించారు. ఇప్పుడు విజన్ 2047 అంటూ మరో గారడీ చేయాలని చూస్తున్నాడు బాబుగారు. ఓటి పడవకు పైన ఎన్ని అలంకారాలు చేసినా నీటిలోకి వెళ్లిన తర్వాత మునగక తప్పదు' అని పేర్కొన్నారు.

## గూగుల్, ఇన్ఫోసిస్ కంపెనీలను కూడా ఇక్కడికి తీసుకు వస్తాం

వెయ్యి ఎలుకల్ని తిన్న పిల్లి యాత్రకు పోయినట్లుగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా బోధన్ ఎన్ఎస్ఎఫ్ మైదానంలో నిర్వహించిన పార్టీ బూత్ కమిటీ సభ్యుల భేటీలో ఆమె పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలు ఇప్పుడు కారు.. కేసీఆర్ గురించే ఆలోచిస్తున్నారని చెప్పారు. ప్రతి కులానికి తాము ఆత్మగౌరవ భవనం నిర్మించామన్నారు. కులమతాలకు తావులేకుండా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.

గులాబీ జెండా ఉత్సాహాన్ని బోధన్ ప్రజలు మరోసారి చూపించారన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. బోధన్‌లో 10వేల మంది బీడీ కార్మికులకు పెన్షన్ అందిస్తున్నామని, 152 చెరువులను బాగు చేసుకున్నామన్నారు. నిజామాబాద్‌కు ఐటీ హబ్ తీసుకొచ్చామన్నారు. ఇక్కడికి గూగుల్, ఇన్ఫోసిస్ కంపెనీలనూ తీసుకువస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే తెలంగాణలో రూ.4వేల పెన్షన్ ఇస్తామని రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీపై స్పందిస్తూ... కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రూ.4వేల పెన్షన్ ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు.

## పవన్ కల్యాణ్! మోదీకి చెబుతాం.. డాడీకి చెబుతామంటూ పిల్ల చేష్టలేంటి?

భీమిలి ఎర్రమట్టి దిబ్బలను పరిశీలించి విమర్శలు గుప్పించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... ఎర్రమట్టి దిబ్బల్లో ఏదో జరిగిపోతోందని జనసేనాని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తాను చెప్పినట్లుగా చేయకపోతే ప్రధాని మోదీకి చెబుతాం... డాడీకి చెబుతాం అంటూ పిల్ల చేష్టలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేతగా పవన్ కల్యాణ్ నిర్మాణాత్మక సూచనలు చేస్తే మంచిదని హితవు పలికారు.

## తెలంగాణ ఎన్నికలపై మోదీ–షా గురి!

**న్యూఢిల్లీ,** : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పై స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ హోంమంత్రి అమిత్‌షా ) గురి పెట్టారు. అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహంపై కసరత్తు ప్రారంభించారు. ఎన్నికల్లో కేంద్ర నాయకత్వం మరింత క్రియాశీలక పాత్ర పోషించాలని నిర్ణయించినట్లు సమాచారం. బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) బుధవారం సమావేశమైంది. ఈ సమావేశంలో మోదీ, అమిత్ షాతోపాటు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి రమణ్ సింగ్, తదితర నాయకులు పాల్గొన్నారు. తెలంగాణతోపాటు నవంబరు–డిసెంబరు నెలల్లో ఎన్నికలు జరిగే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మిజోరాం రాష్ట్రాలలో బీజేపీ సన్నద్ధతపై సమీక్ష జరిపారు. సాధారణంగా ఎన్నికల తేదీలు ప్రకటించిన తరువాత పార్టీ సీఈసీ భేటీ అవుతుంది. కానీ, ఈసారి ఈ సంప్రదాయాన్ని పక్కనపెట్టి ఎన్నికల తేదీలు వెలువడకముందే సీఈసీ సమావేశం కావటం విశేషం. ఈ రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియలో బీజేపీ కేంద్ర నాయకత్వం మరింత అధికంగా చొరవ తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. తీవ్రమైన పోటీ ఎదురయ్యే స్థానాల్లో బలమైన అభ్యర్థుల ఎంపిక, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపినట్లు సమాచారం.

## చేతివృత్తుల వారికి విశ్వకర్మ పథకం

ఆగస్టు 15న ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట నుండి విశ్వకర్మ పథకాన్ని ప్రకటించగా.. నేడు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద చేతివృత్తుల వారికి రాయితీపై రుణాలు ఇస్తారు. బుధవారం కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. అనంతరం కేంద్రమంత్రులు అనురాగ్ ఠాకూర్, అశ్వినీ వైష్ణవ్‌లు కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. పీఎం విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల వారికి రూ.2 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. గరిష్ఠంగా 5 శాతం వడ్డీతో ఈ రుణాలు పొందవచ్చు. ఇందుకు రూ.13 వేల కోట్లను కేంద్రం వెచ్చించనుందన్నారు. దీంతో 30 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది.చేతివృత్తుల వారికి రోజుకు రూ.500 ఉపకారవేతనంతో మెరుగైన శిక్షణ ఇస్తామని, శిక్షణ తర్వాత పరికరాల కొనుగోలు కోసం రూ.15వేల కోట్ల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఆ తర్వాత రాయితీతో తొలుత రూ.1 లక్ష రుణం వడ్డీపై ఇస్తామని, తొలి విడత సద్వినియోగం చేసుకుంటే రెండోవిడత ఇస్తామన్నారు. ఈ పథకంతో ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన సంప్రదాయ కళాకారులు, చేనేతకారులు, స్వర్ణకారులు, వడ్రంగులు, రజకులు, క్షురకుల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి ఈ పథకాన్ని ప్రారంభిస్తామన్నారు. పట్టణ ప్రాంతాల్లో కాలుష్యాన్ని తగ్గించడం, రవాణా వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు పీఎం ఈ–బస్ సేవ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 10వేల ఈ–బస్సులను అందుబాటులోకి తీసుకు వస్తారు. పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యంతో 169 నగరాల్లో ఈ బస్సులను ప్రారంభించనున్నారు. ఇందుకు రూ.57,613 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇందులో రూ.20 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుంది.

డిజిటల్ ఇండియా పథకానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద 5.25 లక్షల మంది ఐటీ ఉద్యోగులకు నైపుణ్యాలను మెరుగుపరుస్తారు.

# స్టాలిన్ నగర్ లో వీధిలైట్ల కోసం వినతి



**శుభ తెలంగాణ :**స్టాలిన్ నగర్ లో అవసరం ఉన్న చోట్ల వీధిలైట్లు మరమ్మతు చేయాలని అవసరమైన చోట్ల కొత్తగా లైట్లు ఏర్పాటు చేయాలని ఈరోజు స్టాలినర్ సంక్షేమ సంఘం తరపున చందానగర్ సర్కిల్ 21 ఉప కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్టాలిన్ నగర్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షురాలు పి.భాగ్యమ్మ మాట్లాడుతూ..గత కొంతకాలంగా స్టాలిన్ నగర్ లో వీధిలైట్లు వెలగక వీధులలోని కొన్ని ప్రాంతాల్లో చీకటిగా మారిందని అన్నారు. కాలనీకి చుట్టూవైపులా గుట్ట ప్రాంతం ఉండడం వల్ల వర్షాకాలంలో చీకటిలో ప్రజలు భయపడుతున్నారని తెలియజేశారు. అధికారులు స్పందించి కాలనీలో వీధిలైట్ల మరమ్మత్తును వెంటనే చేపట్టాలని కోరినారు వినతిపత్రం ఇచ్చిన వారిలో భాగ్యమ్మ గారితో పాటు పల్లపు దస్తప్ప పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడి చేసిన నిందుతులని కఠినంగా శిక్షించాలి

- టి.జే యు జిల్లా అధ్యక్షులు షానుర్



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు టౌన్ శుభ తెలంగాణ :** కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ విలేకరులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో పనిచేస్తున్న విలేకరులకు ఇళ్లస్థలాల కోసం అధికారులు బుగ్గ బావి గూడెంలో గ్రామ రెవెన్యూ పరిధిలో కేటాయించిన భూమిలో నివాసయోగ్యంగా మార్చుకుంటుండగా కొందరు వ్యక్తులు అకారణంగా జర్నలిస్టులపై దాడి చేయడం సరైందికాదన్నారు.సమాజంలో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తున్న జర్నలిస్టులపై దాడి చేయడం దుర్మార్గమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని లేకపోతే యూనియన్ అతీతంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ కాజా పసియుద్దీన్, జిల్లా కార్యదర్శి బోడ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్, మండల ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాసిం తదితరులు పాల్గొన్న.

# అన్నా క్యాంటీన్ లకు వేసిన తాళాలు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన టిడిపి కౌన్సిలర్లు



**శుభ తెలంగాణ :పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 17:**చిలకలూరిపేట: మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆర్థిక సహకారంతో పట్టణంలోని పేదల కడుపు నింపేందుకు గతంలో అన్న క్యాంటీన్లు ఉన్న ప్రాంతంలోనే మొబైల్ వ్యాన్ లు రెండు ఏర్పాటు చేసి గత కొంతకాలంగా అన్నా క్యాంటీన్లను నిర్వహించడం జరుగుతుందనీ అక్కడ భోజనం చేసే పేదలు నీడ కోసం పట్టణంలో ఉన్న అన్న క్యాంటీన్ భవనంలో కూర్చొని భోజనం చేయడం జరుగుతుంది. ఇటీవల నాలుగు రోజులు క్రితం అన్న క్యాంటీన్ లకు తాళాలు వేయడం జరిగిందనీ పేదల కడుపు నింపే ఉద్దేశంతో అన్న క్యాంటీన్ లను నిర్వహించడం జరుగుతుందనీ పేదలు కూర్చొని సౌకర్యానికి తాళాలు వేసే అడ్డుకోవడం జరిగిందనీ. మీరు అన్న క్యాంటీన్లకు వేసినా తాళాలు తీయించి పేదలు భోజనం చేయడానికి అనుమతించవలసిందిగా తెలుగు దేశం పార్టీ మునిసిపల్ కౌన్సిలర్లు వినతి పత్రం ద్వారా మున్సిపల్ కమిషనర్ ను కోరారు దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావు అన్న క్యాంటీన్లకు తాళాలు మేము వేయలేదని ఎవరు వేశారు తెలుసుకుంటానని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లతో కమిషనర్ అన్నారు.

# సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన ఆవుల భాస్కర్ కి అభినందనలు...



**శుభ తెలంగాణ :పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 17:**స్పెషల్ బ్రాంచ్ లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పని చేస్తున్న యంగ్ డైనమిక్ పోలీస్ ఆఫీసర్ అవుల భాస్కర్ కి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది నందుకు వారికి హృదయ పూర్వక అభినందనలు తెలియ చేస్తూ వారు భవిష్యత్ లో మరి అన్ని ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటూ శ్రీ దత్త సాయి అన్నదాన సమాజము జయ జయ సాయి ట్రస్ట్ చిలకలూరిపేట చైర్మన్ పూసపాటి బాలాజి

# ఒక అవకాశం ఇవ్వండి ప్రజల జీవితాల్లో వెలుగును నింపుతా

- మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి



**శుభ తెలంగాణ : మార్కాపురం ఆగస్ట్16:** మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి గారి ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణం లో "మహాశక్తీ" భవిష్యత్ కు గ్యారంటీ మినీ మేనిఫెస్టో కార్యక్రమం మార్కాపురం పట్టణం లో 18 వ వార్డులో తెలుగు మహిళల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిది గా మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి విచ్చేసారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమైందని వచ్చే ఎన్నికల్లో ఒక ఛాన్స్ ఇస్తే మార్కాపురం నియోజకవర్గానికి సమగ్ర సమగ్రంగా అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు.వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే వారికి ఏడాది 15000 రూపాయలు,ఆడబిడ్డ నిది క్రింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు, దీపం పేరుతొ ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ శిలి%శీ%డర్లు ,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 20 లక్షల మంది నిరుద్యోగులకు నెలకు 3000 నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏడాదికి 20000 ఆర్థిక సాయం తదితర పథకాలతో ప్రతి ఇంటికి ఏడాదికి 1,22,000 రూపాయల ఆర్థిక సాయం చేయబోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి ,పోల్ మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధికా మల్లికార్జున్ , కొప్పుల సంధ్యారాణి శ్రీనివాసులు, షేక్ అఫ్రష్ఫున్నిసా రౌఫ్ ఒంగోలు పార్లమెంటు మహిళా జిల్లా కార్యదర్శి చాబోలు పెద్దక్క, తెలుగు మహిళలు చెన్నా లక్ష్మి,సయ్యద్ మల్లికా,పారుమాంచాల సునీత , తదితర మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు గుడ్ న్యూస్.. జీతం పెంపు



**శుభ తెలంగాణ : పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 17** :అమరావతి: ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విద్యుత్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. విద్యుత్ శాఖ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలను భారీగా పెంచుతూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వివరాల ప్రకారం.. ఏపీలో విద్యుత్ శాఖ ఔట్‌సోర్సింగ్ ఉ?ద్యోగుల జీతాలు 37 శాతం పెంచింది ప్రభుత్వం. ఈ మేరకు విద్యుత్ శాఖ స్పెషల్ సీఎస్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో 27వేల మంది విద్యుత్ శాఖ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. కాగా, సీఎం జగన్ సూచనలతో విద్యుత్ శాఖ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచినట్టు ఆయన తెలిపారు. తాజాగా ప్రభుత్వం నిర్ణయంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతం రూ.21వేలు దాటింది. అలాగే, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించింది.

# అమరుల త్యాగాల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్దాం..



**శుభ తెలంగాణ : కనిగిరి ఆగస్ట్16:**నాడు స్వతంత్ర ఉద్యమంలో అమరులు చేసిన త్యాగాలు వారి వారసత్వాన్ని విద్యార్థులు యువత ముందుకు తీసుకెళ్లాలని ప్రకాశం జిల్లా ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు పివి శేషయ్య అన్నారు. నేడు కనిగిరిలో జరిగిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ తెల్లదొరల స్థానములో నల్లదొరల పాలనకై నాడు అమరులు త్యాగాలు చేయలేదని. బ్రిటిష్ వారి దోపిడీ పాలన అంతం కావాలని ఈ దేశంలోని ప్రజలందరికీ స్వాతంత్ర ఫలాలు దక్కాలని అందుకుగాను నవభారత నిర్మాణం జరగాలని కలలు గన్నారన్నారు. 77 ఏళ్లయిన ప్రజలను ధరలు పెరుగుదల పేదరికం నిరుద్యోగం ఉపాధి కొరవడటం వలసలు తదితర సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయన్నారు. చంద్రయాన్ ప్రయోగం గురించి గొప్పలు చెబుతూ ప్రజల సమస్యలను మరుగు పరచాలని చూస్తున్నారన్నారు. ప్రపంచంలోని సంపన్నుల జాబితాలో పదిమంది భారతీయులు ఉన్నారని. రెండోవైపు న 150 లక్షల కోట్ల రూపాయలకు చేరిన అప్పు సంగతిని దాస్తున్నారన్నారు. లాక్ డౌన్ కాలములో వలస కూలీల వెతలు మన అభివృద్ధిని వెక్కిరించాయన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ. ప్రతి ఖాతాలో 15 లక్షల రూపాయలు నల్లధనాన్ని వెలికి తీసి జమ చేయడం.రైతుల ఆదాయం రెట్టింపు తదితర వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 350 రోజులుగా రైతులు ఆందోళన చేసిన పట్టించుకోని పాలకులు. సంవత్సర కాలంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న చలించని పాలకులు. పుల్వామా జవానుల మరణాలకు నాలుగేండ్లైన కారణాలు కారకులను వెల్లడించనీ పాలకులు. మోసపూరితమైన అందమైన మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. 77 ఏళ్లయిన అంటరానితనం వివక్షత కోరలు చాస్తూనే ఉన్నదని. దీని నుండి రాష్ట్రపతులు కోవిందు, ముర్ములు కూడా తప్పించుకోలేకపోయారన్నారు. భారతదేశం వివిధ కుల మత ఆచార భాష సంస్కృతుల సమ్మేళనం అని. భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడానికిగాను మనం రూపొందించుకున్న రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే కుట్రలు కు నేడు పాలకులు పాల్పడుతున్నారన్నారు. వాక్ సభా పత్రికా స్వేచ్ఛ స్వాతంత్రాలపై వకవైపు దాడి చేస్తూ. యానివర్సరీ విద్యార్థులపై దేశద్రోహం కేసులు బనాయిస్తూ. రెండోవైపు ప్రజలకు సంబంధించిన వేష భాష ఆహారపు అలవాట్లపై దాడి చేస్తున్న పాలకుల నైజాన్ని గుర్తించాలన్నారు. బేటి బచావో అని బడాయి మాటలు చెబుతూనే. బిల్కస్ బాను అత్యాచార నిందితులకు క్షమాభిక్ష ప్రకటించడం. మణిపూర్లో మహిళలను నగ్నంగా ఊరేగించడం. గాంధీని హత్య చేసిన హంతకులకు దండలు వేయడం. పాలకులు విలువలను వదలి వేశారు అనేదానికి ఉదాహరణలు అన్నారు. లౌకిక రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే కుట్రలకు పాలకులు పాల్పడుతున్నారని. ప్రజలందరూ స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకోవాలని అన్నారు . విద్యారంగంలో మతతత్వ ధోరణలను చోప్పిస్తున్నారని. పాఠ్యాంశాలలో లౌకిక సంబంధమైన అంశాలను తొలగిస్తున్నారని. యూనివర్సిటీలలో జ్యోతి శాస్త్రం వాస్తు శాస్త్రాలను ప్రవేశపెడుతూ సమాజాన్ని మూఢత్వం వైపు తీసుకెళ్లాలని కుట్రలు చేస్తున్నారన్నారు. రాజకీయ అవినీతి తారాస్థాయికి చేరిందని. అవినీతిపరులను పాలక పార్టీలు అక్కున చేర్చుకుంటున్నాయని అన్నారు. రానున్న కాలంలో ప్రజల హక్కులను హరించే. మతసామరస్యానికి దెబ్బతీస్తూ మత విద్వేషాలను రగిలించే కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలు యువత విద్యార్థులు అప్రమత్తం కావాలన్నారు.విద్యార్థులు విద్యలో పూర్తి పరిజ్ఞానాన్ని సాధించాలని. రెండోవైపున సమాజానికి ఎదురవుతున్న సవాళ్లను గుర్తించాలని. ప్రజల కు అండగా నిలవాలన్నారు.

# కులాంతర వివాహం చేసుకున్న దళిత కుటుంబంపై దాడి హేయమైన చర్య.

- దళిత కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించాలి..
- దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి...యంపిజే



**శుభ తెలంగాణ : మార్కాపురం ఆగస్ట్16:** కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నాడని ప్రకాశం జిల్లా దర్శి మండలం బొట్లపాలెం గ్రామంలో దళిత కుటుంబంపై దాడి చేయడం హేయమైన చర్యగా యంపిజే రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ ఒక ప్రకటనలో ఖండించారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఆయన మాట్లాడుతూ ఉత్తర భారతదేశంలో జరిగిన పరువు హత్యలు మన ఆంధ్రప్రదేశ్ కు పాకడం చాలా దురదృష్టకరం అని, దళిత యువకుడు అగ్రవర్ణాల అమ్మాయిని పెండ్లి చేసుకున్నాడనే నెపంతో వారి కుటుంబ సభ్యులైన తల్లి, అక్కలపై పైశాచికంగా దాడిచేసి హతమార్చాలనుకోవడం చాలా దుర్మార్గం అని అన్నారు. ఈమధ్య కాలంలో ఒంగోలులో దళిత యువకుడిపై నోట్లో మూత్రం పోసిన అగ్రవర్ణ యువకులు చేసిన సంఘటన మరవకముందే మళ్లీ ఇలాంటి సంఘటన జరగడం పోలీసులకే సవాలుగా మారింది. పోలీసుల సహాయంతో పెండ్లి చేసుకున్న వారిని అగ్రవర్ణాల వారి బారినుంచి కాపాడలేకపోవడం పోలీసుల వైఫల్యమే అని షేక్ అబ్దుల్ రజాక్ అన్నారు. వెంటనే ఆ దళిత కుటుంబానికి ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించి, దళిత కుటుంబంపై దాడిచేసిన వారిపై కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఉత్తమ పురస్కారం అందుకున్న పేట మెప్మా సిఎంఎం మాలతి



**శుభ తెలంగాణ :పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 17:**పల్నాడు జిల్లా స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని పల్నాడు జిల్లాలో మెరుగ్గా పనిచేసిన అధికారులకు స్వాతంత్ర వేడుకలలో ఉత్తమ పురస్కారాలు అందజేయటం ఆనవాయితీ ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన చిలకలూరిపేట మెప్మా సీఎంఎం మాలతి కి ఉత్తమ పురస్కార అవార్డుకు అధికారులు ఎంపిక చేసారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా చిలకలూరిపేట మెప్మా సిఎంఎం మాలతి పురస్కారాన్ని అందుకున్నారు. పల్నాడు ప్రాంతంలోని చిలకలూరిపేట మెప్మా విభాగంలో సి ఎం ఎం గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రతి పనిలోనూ సామరస్యంగా పరిరక్షించే విధంగా సమర్థవంతమైన సేవలు అందించడంతో ప్రభుత్వం ఈ పురస్కారానికి ఎంపిక చేసి తనకు పురస్కారం అందజేసిన జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్. ఉత్తమ పురస్కారం అందుకున్న చిలకలూరిపేట మెప్మా విభాగం సీఎం ఎం మాలతికి పలువురు అధికారులు బంధువులు స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

# అబద్ధపు హామీల మాయలో పడొద్దు..ప్రజలు ఆలోచన చేయాలి

- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడి
- కేసిఆర్ ఆశీర్వాదంతో బాల్కొండలో అభివృద్ధి పనుల పరంపర కొనసాగుతుంది
- ప్రతీ రోజు కోటి రూపాయలకు తగ్గకుండా ఏదో ఒక అభివృద్ధి పని ప్రారంభిస్తున్నాం
- కానీ కొంత మంది సోషల్ మీడియాలో కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారు
- మా కంటే ముందు 10ఏళ్లు కాంగ్రెస్ పార్టీ ఉండే...అప్పుడు జరిగిన అభివృద్ధికి కనీసం రెండు రెట్ల అభివృద్ధి ప్రతీ గ్రామంలో ఇప్పుడు జరిగింది
- దీనిపై చర్చనే కాదు నేను దేనికైనా సిద్ధమే
- అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయనీ కాంగ్రెస్ వాళ్ళు...చందమామ తీసుకొచ్చి మీ వొళ్ళో పెడ్తాం అని ఇప్పుడు మాట్లాడుతున్నారు
- బాండ్ పేపర్ రాసిచ్చి రైతులను మోసం చేసి ఎంపీగా గెలిచిన అర్వింద్ అడ్రస్ లేదు
- 5 రోజుల్లో తెస్తా అన్న పసుపు బోర్డు 5 ఏళ్ళైనా దాని ఊసేలేదు
- కేసిఆర్,కెటిఆర్,కవిత,ప్రశాంత్ రెడ్డిని తిట్టడానికే ఆయనకు 4ఏళ్లు అయిపోయినయ్
- మోసపు మాటలు చెప్తున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అభివృద్ధి పనులు చేస్తూ..ప్రజల మేలు కోరే కేసిఆర్ కు అండగా నిలవాలి

**శుభ తెలంగాణ :**బాల్కొండ మండలంలో బుధవారం పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు.అంతకుముందు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కోసం వచ్చిన మంత్రికి బాల్కొండ,కిసాన్ నగర్ గ్రామాల ప్రజలుబాణాసంచా,డప్పుచప్పుళ్లతో అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు.బాల్కొండ మండల కేంద్రంలో అంబెడ్కర్ చౌరస్తా నుండి భూమరెడ్డి ఇంటి వరకు సెంట్రల్ లైటింగ్,రోడ్డు వెడల్పు మరియు డివైడర్ పొడిగింపు 2 కోట్ల వ్యయం గల పనులకు శంకుస్థాపన,తెలంగాణ ఫంక్షన్ హాల్ నుండి డబుల్ బెడ్ రూమ్ వరకు వయా సంతమల్లన్న గుడి 2.65 కోట్ల వ్యయంతో నూతన ఆర్అండ్ బి బిటి రోడ్ ఏర్పాటు,బాల్కొండ మండల కేంద్రంలో రింగ్ రోడ్డు నిర్మాణ పనులకు 44.62లక్షల వ్యయంతో శంకుస్థాపన చేశారు.అనంతరం..కిసాన్ నగర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపట్టే

నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణ పనుల శంకుస్థాపన,కిసాన్ నగర్ నుండి జలాల్ పూర్,నాగపూర్ ఎక్స్ రోడ్ వరకు డబుల్ రోడ్ గా మార్చుట 2.42కోట్ల వ్యయం పనులకు శంకుస్థాపన,బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ...

సీఎం కేసిఆర్ ఆశీర్వాదంతో బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పరంపర కొనసాగుతుందని అన్నారు. ప్రతీ రోజు కోటి రూపాయలకు తగ్గకుండా ఏదో ఒక అభివృద్ధి పని ప్రారంభిస్తున్నామని తెలిపారు. కానీ ఇది గిట్టని కొంత మంది సోషల్ మీడియాలో కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారనీ మండిపడ్డారు. వారు అధికారంలో ఉన్నప్పుడు నిధులు తేవడం చేతకాలేదు, తాను నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తుంటే మాత్రం అడ్డం పడే మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా కంటే ముందు 10ఏళ్లు కాంగ్రెస్ పార్టీ ఉండే కదా అప్పుడు జరిగిన అభివృద్ధికి కనీసం రెండు రెట్ల అభివృద్ధి ప్రతీ గ్రామంలో ఇప్పుడు జరిగిందనీ,దీనిపై చర్చనే కాదు నేను దేనికైనా సిద్ధమే అని మంత్రి సవాల్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయనీ కాంగ్రెస్ పార్టీ వాళ్ళు...చందమామ తీసుకొచ్చి మీ వొళ్ళో పెడ్తాం అని ఇప్పుడు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేసారు. అబద్ధపు హామీల మాయలో పడిమోసపోవద్దని..ప్రజలు ఆలోచన చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మోసపు హామీతో ఓట్లు దండుకున్న అర్వింద్...అభివృద్ధి పనుల కోసం ఒక్క కొబ్బరికాయ అయినా కొట్టిండా..?

బాండ్ పేపర్ రాసిచ్చి రైతులను మోసం చేసి ఎంపీగా గెలిచిన అర్వింద్ అడ్రస్ లేకుండా పోయాడని విమర్శించారు. మోసపు హామీతో రైతుల ఓట్లు దండుకున్న అరవింద్ ఎంపీగా ఈ ప్రాంత అభివృద్ధి, కిసాన్ నగర్ లో అభివృద్ధి కోసం ఒక్క కొబ్బరికాయ అయినా కొట్టిండా అని నిలదీశారు. నన్ను గెలిపిస్తే 5 రోజుల్లో తెస్తా అన్న పసుపు బోర్డు 5 ఏళ్ళైనా దాని ఊసేలేదని,కేసిఆర్,కెటిఆర్,కవిత,ప్రశాంత్ రెడ్డిని తిట్టడానికే ఆయనకు 4ఏళ్లు అయిపోయినయ్ అని ఎద్దేవా చేసారు. మోసపు మాటలు చెప్తున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ,అభివృద్ధి పనులు చేస్తూ..ప్రజల మేలు కోరే కేసిఆర్ కు అందరూ అండగా నిలవాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో ఓటరు నమోదు అధికారి జి. వసంత బాబు



**శుభ తెలంగాణ :పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 17 :**చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో ఓటరు నమోదు అధికారి జి. వసంత బాబు అధ్యక్షతన ఎస్ ఎస్ ఆర్ - 2024 లో భాగంగా ది.21-7-2023 నుండి జరుగుచున్న ప్రి రివిజన్ ఆక్టివిటీస్ డోర్ టు డోర్ సర్వే సంబంధించి బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వచ్చి ఓటర్ల జాబితా తాజాపరుచుటకు చర్యలు తీసుకొనబడునని వివరించడం జరిగినది. ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ఓటర్ల జాబితా తాజాపరచబడునని తెలియజేయటమైనది ఈ కార్యక్రమం తహశీల్దారు వారి కార్యాలయము, చిలకలూరిపేట నందు జరిగినది. ఈ కార్యక్రమము నందు, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు చిలకలూరపేట, యడ్లపాడు నాదెండ్ల తాహశీల్దారు వార్లు మరియు చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ , మరియ అన్ని మండలాల సూపర్ వైజర్లు, హాజరై ఉన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు

1) తెలుగుదేశం పార్టీ తరపున షేక్ అజారుద్దీన్ .
2) వై.ఎస్. ఆర్. సి.పి పార్టీ తరఫున విడుదల శేషగిరి .
3) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎం. రాధాకృష్ణ .
4) కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తరపున ఆర్. సుబ్బాయమ్మ .4) భారతీయ జనతా పార్టీ తరపున అన్నపరెడ్డి. లక్ష్మణ్ .5) నవతరం పార్టీ తరపున రావు సుబ్రహ్మణ్యం .5) బహుజన సమాజ్ పార్టీ తరపున ఎం. కోటేశ్వరరావు .6) జనసేన పార్టీ తరపున బి. సుబ్బారావు మరి మరియు ఇతర పార్టీ నాయకులు హాజరై ఉన్నారు.

## దళిత మహిళలకు అన్యాయం జరిగితే స్పందించరా జగన్ రెడ్డి

- తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళా కమిషన్ ఉందా?
- మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి



**శుభ తెలంగాణ : కందుకూరు ఆగస్ట్16:** దర్శి మండలం , బొట్లపాలెం ఎస్సీ కాలనీకి చెందిన కామునూరి మౌనిక , జక్కుల అనురాధపై అదేగ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగిరెడ్డి బ్రహ్మారెడ్డి , గంగిరెడ్డి పుల్లమ్మ విచక్షణారహితంగా కళ్ళల్లో కారంచల్లి కాళు , చేతులు తాళ్ళతోకట్టేసి జుట్టు పట్టుకుని ఈడ్చుకుంటూ ఇంటికి తీసుకెళ్లి హత్యచేయబోయిన బ్రహ్మారెడ్డి , పుల్లమ్మలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దళితులకు పూర్తిస్థాయిలో స్వాతంత్ర్యం రాలేదని 2022 ఆగస్టు 15న గుంటూరులో జరిగిన రమ్య హత్యకేసు , 2023 ఆగస్టు 15న బొట్లపాలెం గ్రామంలో కామునూరి మౌనిక , జక్కుల అనురాధపై జరిగిన సంఘటనలే అందుకు ప్రత్యక్ష ఉదాహరణలని మోషే ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితిలేదని , మహిళలకు రక్షణ కల్పించడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మోషే మండిపడ్డారు. గన్ కంటే ముందు జగనన్న వస్తాడు అన్న మాట ఏమైందో మంత్రి రోజా సమాధానం చెప్పాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన మహిళలకు అన్యాయం జరిగితే స్పందించే మహిళా కమిషన్ దళిత మహిళలకు అన్యాయం జరిగినప్పుడు ఎందుకు స్పందించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. సంఘటన జరిగి రెండురోజులు కావస్తున్నా దర్శి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాలరావు , ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ (వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ) బూచేపల్లి వెంకాయమ్మ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర హెూంశాఖ మంత్రి తానేటి వనిత , రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ బాబు , సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున బొట్లపాలెం ఎస్సీ కాలనీ బాధితులు కామునూరి మౌనిక , జక్కుల అనురాధను పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధ్యులైన గంగిరెడ్డి బ్రహ్మారెడ్డి , గంగిరెడ్డి పుల్లమ్మలపై కఠినచర్యలు తీసుకునేలా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీచేయాలని , లేనిపక్షంలో రాష్ట్రంలోని దళితులందరినీ పార్టీలకతీతంగా ఏకంచేసి ముఖ్యమంత్రి , మంత్రుల పర్యటనను ఎక్కడికక్కడ అడ్డుకొని నిరసన తెలియజేస్తామని మోషే హెచ్చరించారు.

## సంక్షేమ రథ సారథి జగన్ మోహన్ రెడ్డి: నాగార్జున రెడ్డి



**శుభ తెలంగాణ : మార్కాపురం ఆగస్ట్16:**రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రథసారధిగా నిలిచారని, నవరత్నాలు ద్వారా అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అన్నారు.ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని 17వ వార్డు లో పదవ సచివాలయంలో పరిధిలో గడప గడపకు- మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి వార్డులో సమస్యలు తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం 4 సంవత్సరాల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ స్థానిక కౌన్సిలర్,వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ తో కలిసి ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి కరపత్రాలు అందజేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్ అంజమ్మ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గొలమారి శ్రీనివాస రెడ్డి, కౌన్సిలర్లు కొత్త కృష్ణ,సిరాజ్ దొడ్డ భాగ్యలక్ష్మి,షేక్షావలి కరిముల్లా, ప్రసాద్,హర్షిత బాబి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మయూరి కాసిం, గుంటక వనజాక్షి,వైయస్సార్ సిపి నాయకులు,గుంటక చెన్నారెడ్డి,ఉత్తమ్ కుమార్,మున్సిపల్ అధికారులు,సచివాల సిబ్బంది, వార్డు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట పట్టణ సీఐ. జి. రాజేశ్వరరావు కి ఉత్తమ పనితీరుకి ప్రశంస పత్రం



**శుభ తెలంగాణ :**పల్నాడు జిల్లాలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పెండింగ్ కేసులు లేకుండా ఉన్నటువంటి స్టేషన్ %యానా% కి జిల్లా ఇన్చార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చేతులు మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు.

## అబ్దుల్లాపూర్మెట్ నూతన తాసిల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవం..

- ముఖ్య అతిథులు ఆర్థిక, వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- అబ్దుల్లాపూర్మెట్ గ్రామ సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్..



**అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 16 శుభ తెలంగాణ :**నేడే అబ్దుల్లాపూర్మెట్ నూతన తాసిల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆర్థిక వైద్య మంత్రి తన్నీరు హరీష్ రావు, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు క్యామ మల్లేష్ హాజరై ప్రారంభిస్తారు. అనంతరం లస్కర్ గుడ గ్రామంలో బ్రిడ్జి అభివృద్ధి పనులకు 68 కోట్ల 21 లక్షల రూపాయలతో శంకుస్థాపన ప్రారంభిస్తారు. తదానంతరం బొంగులూరు గెట్ కళ్లెం జంగారెడ్డి గార్డెన్ సభలో పాల్గొంటారు. ఈ సభలో సర్పంచులు, ఎంపిటిసిలు, మహిళలు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని అబ్దుల్లాపూర్మెట్ సర్పంచ్ చెరుకు కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన



**శుభ తెలంగాణ :**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కళాబృందం వారి ఆధ్వర్యంలో బుధవారం మోర్తాడ్ పోలీస్ స్టేషన్ పరిధి లోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలు గురించి తెలుపుతూ వాహనదారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపరాదు.ఆటోలకు క్యూఆర్ కోడ్ కచ్చితంగా అతికించి ఉండాలి, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని నడపరాదు.మద్యం సేవించి వాహనాలు నడపరాదు.రాంగ్ రూట్లో ప్రయాణించరాదు.అతి వేగంగా వాహనాలను నడపరాదు.ట్రాఫిక్ నియమాలు గురించి వివరించి, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ బండి నడపరాదని వివరించారు.మాదక ద్రవ్యాలు వంటి చెడు అలవాట్లకు బానిసలు కావొద్దు అని తెలియజేశారు.డయల్ 100 గురించి వివరించి అత్యవసరసమయంలో డయల్ 100 ఉపయోగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మోర్తాడ్ పోలీస్ స్టేషన్ ఎస్సై అనిల్ రెడ్డి ,నిజామాబాద్ పోలీస్ కళాబృందం సిబ్బంది ,విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సేవ భారత్ అవార్డును అందుకున్న ప్రతిభ.




**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రంలోని తక్కడపల్లి ప్రతిభ అంతర్జాతీయ స్థాయి లో దేశానికి పతకాలు తేవడమే కాదు వారంతాల్లో అనాధ అమ్మాయిలకు స్వీయ రక్షణలో శిక్షణ ఇస్తూ, దేశానికి సేవ చేస్తున్నందుకు గాను, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ (ఎన్ ఎం డి సి) వారి సౌజన్యం తో హెవెన్ హెూమ్ సొసైటీ ఆధ్వర్యంలో నేడు అనగా 16 ఆగస్ట్ 2023 రవీంద్రభారతిలో అందించిన సేవా భారత్ అవార్డ్స్ ప్రతిభ తక్కడపల్లి కి మహిళా సాధికారత చేస్తున్నందుకు మహిళకు ఆదర్శంగా నిలుస్తున్నందుకు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అవార్డు అందించడం జర్గిందని వారు అన్నారు.ఈ సందర్భంగా ప్రతిభ తక్కడపల్లి వారి తండ్రి మాట్లాడుతూ, వరలక్ష్మి కి అంతర్జాతీయ ప్రపంచ స్థాయిలో అనేక అవార్డులు పొందిన అందజేసిన సందర్భంగా వారికి వారి తల్లి/ తండ్రులు శ్యామలరావు తండ్రి నరసింహారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...

## వివిధ పార్టీల నుండి బిజెపి పార్టీలోకి భారీ చేరికలు.

బిజెపి లక్ష్మణ్ నాయక్.



**డోర్నకలు శుభ తెలంగాణ :**డోర్నకల్ మండలం హున్య తండా లింభియా తండా గ్రామపంచాయతీ పరిధిలో వివిధ పార్టీల నుండి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన డోర్నకల్ నియోజవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో భాజపాలోకి భారీగా చేరికలు సుమారు 200 మంది ప్రజలు చేరిక. బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి పార్టీలోకి చేరామని అన్నారు అదేవిధంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు చేస్తున్న మోసాలు ఏదో ఒక కొత్త హామీ చెపుతూ అది పూర్తిగా అమ్ములు చేయటం లేదని అన్నారు దళిత బంధు దళితులకు మూడు ఎకరాల భూమి నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు ఇప్పటి నుంచి బిజెపి పార్టీలోకి భారీ చేరికలు ఉంటాయని అన్నారు ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు ఏసి బిజెపి పార్టీని బలోపేతం చేసి డోర్నకల్ గడ్డపై బిజెపి జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గణేష్ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశం

- భువనగిరి ఖిల మీద కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే మా ధ్యేయం
- ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలి
- బీఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ ఎంపీ కోమటిరెడ్డి
- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో మరింత పెరిగిన ఫుల్ జోష్



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం సాయి కన్వెన్షన్ హాల్లో బుధవారం భువనగిరి పార్లమెంట్ ఎన్నికల అడ్వైజర్ కర్ణాటక శాసనసభ్యులు మన్నె శ్రీనివాస్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ 7 నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీకి సైనికుల పనిచేయాలని రాబోయే ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని,ప్రతి పేదవానికి కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉంటాయని, దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్ రెడ్డి రంగారెడ్డి, బీర్ల ఐలయ్య,పాల్వాయి స్రవంతి, కుందుగుల నాగేష్,చామల కిరణ్ రెడ్డి,సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెమ్ సంజీవరెడ్డి,ఇన్చార్జి పంజాల రామాంజనేయులు గౌడ్, జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కసుబ్బ శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వెలిమినెటి సురేష్,సామ రామ్ రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, పబ్బు శ్రీనివాస్,కందాల రామకృష్ణారెడ్డి,పల్స%శీ% సతీష్,గుండు దానయ్య,బుర్ర నరసింహా,వి రమేష్,యస్ ముత్యాలు,పి పరమేష్,వి ఎట్టయ్య, వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షుడిగా జావిద్ నియామకం



**శుభ తెలంగాణ :**బాల్కొండ మండల కేంద్రానికి చెందిన జావిద్ ను కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల అధ్యక్షుడిగా నియమించినట్లు బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా సోహెల్ ఆదేశాల మేరకు నియమించినట్లు ఆయన తెలిపారు. అనంతరం జావిద్ కు నియామక పత్రం అందజేశారు. తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ తనకు మరోసారి పార్టీ మైనారిటీ అధ్యక్షుడుగా నియమించినందుకు జావీద్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# శాంభవి హై స్కూల్ ఆధ్వర్యంలో డాక్టరేట్ పొందిన మండలోజు నర్సింహ స్వామికి ఘనసన్మానం



**శుభ తెలంగాణ :** మండల కేంద్రానికి చెందిన మండాలోజు నరసింహస్వామి కి ఇటీవల డాక్టరేట్ రావడం జరిగింది. ఈ సందర్భంగా బాల్కొండ మండల కేంద్రంలోని శాంభవి హై స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాహిత్యంలో కీ.శే. ఆచార్యగుమ్మన్న,బాలశ్రీనివాస మూర్తి పర్యవేక్షణలో మండలోజు నర్సింహ స్వామి చేసిన పరిశోధనాంశం "డా. వెలిచాల కొండలరావు జీవితం – ఈ ఘనతను బాల్కొండ మండలంలోని విద్యార్థిని విద్యార్థులు , యువకులు అందరూ కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని మునుముందు ఇంతటి ఘనతను సాధించాలని శాంభవి స్కూల్ చైర్మన్ మధుసూధన్ రాజు బొట్ల , కరస్పాండెంట్ రవీన్ ప్రసాద్ బొట్ల, ప్రిన్సిపల్ ఇంద్రాణి ,విజయలక్ష్మి తెలిపారు.మండలోజు నరసింహస్వామి ప్రభుత్వ జూనియర్ కళాశాల భీంగల్ నందు తెలుగు అధ్యాపక విధులను నిర్వహిస్తున్నారు. వీరికి ఈ మధ్యనే ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జూనియర్ కళాశాల లెక్చరర్ గా క్రమబద్ధీకరించారు.

# విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన పులిగిల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వలిగొండ ఆగస్టు 16 శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాయి కన్వెన్షన్ హాల్లో భువనగిరి పార్లమెంట్ కార్యకర్తల విస్తృత సాయి సమావేశానికి పులిగిల్ల గ్రామంలోనీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం ఆధ్వర్యంలో ఈ విస్తృత స్థాయి సమావేశానికి పార్టీకి చెందిన ముఖ్య కార్యకర్తలు అందరూ హాజరై భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన ప్రసంగాన్ని శ్రద్ధతో ఆలకించడం జరిగింది. కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా ఒక సైనికుల్లాగా పనిచేసి ఎవరికి టికెట్ ఇచ్చినా తామంతా ఒకటేనని వారి యొక్క గెలుపునకు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేయడంతో పార్టీ కార్యకర్తల్లో ఫుల్ జోష్ పెరిగింది. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పలుసం భాస్కర్, జిల్లా నాయకులు పాశం స్వామి, మెరుగు కృష్ణ,బంధారపు నరేష్, కూరపాటి శ్రీను, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కా దామోదర్ రెడ్డి, బుగ్గ మల్లయ్య, సిలువేరు మహేష్, మంద రాజు, బుగ్గ (తేరాల) మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# జన్మదిన సందర్భంగా కోటి లింగేశ్వర స్వామి వద్ద ప్రత్యేక పూజలు



**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని మహమ్మదాపూర్ గ్రామ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షు లుసంగమేశ్వర్ పటేల్, బుధవారం జన్మదిన సందర్భంగా ధర్మాపూర్ లో శ్రీ లలిత కోటిలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం నిర్వహించారు, అనంతరం ఆలయ నిర్వాహకులు, కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు ఎస్కే పాటిల్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు బి హనుమంతరావు, రాయికోడ్ గ్రామ అధ్యక్షుడు, మల్లేశం, దిగంబర్, తదితరులు పాల్గొన్నారు,

# మై ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ



**శుభ తెలంగాణ :**తల్లాడ మండలం అన్నారుగూడెం ప్రాథమిక పాఠశాల మరియు నిమ్మగూడెం ప్రాథమిక పాఠశాల లో చదువుతున్న 160 మంది విద్యార్థులకు 600 నోట్ పుస్తకాలను బుధవారం అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో తల్లాడ ఎంపీపీ దోడ్డా శ్రీనివాసరావు ,గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ కలిసి హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసినటువంటి మై ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించటం అభినందనీయమన్నారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులు తమ ఆదాయం నుండి కొంత భాగాన్ని ఈ విధంగా స్వచ్ఛంద కార్యక్రమాలకు నిర్వహించటం అభినందనీయమని వక్తలు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించి ప్రభుత్వ విద్యా రంగానికి చేయూత అందించడం అభినందనీయం అని వక్తలు అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రమేష్ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సరోజిని, పోలూరు వెంకటేశ్వరరావు , మై ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధి , ఉపాధ్యాయులు మాధినేని నరసింహ రావు ,పులి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ఆషాడ మాసం అధిక శావణం ముగింపు ఉత్సవం

**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయికోడ్ లో ని శ్రీ రుక్మిణి పాండురంగడికి ఆలయంలో ఆషాడం మాసం మరియు అధిక శ్రావణమాసం ముగింపును బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది, అర్చకులు సకరం జోషి,సంజీవ్ జ్యోసి, శ్రీ రుక్మిణి పాండురంగడికి అభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమాలు హారతిని నిర్వహించారు, తదుపరి భక్తులు భగవంతుని నామస్మరణంతో భజన చేసుకుంటూ వెళ్లి హనుమంతుడికి పూజా కార్యక్రమం నిర్వహించి హనుమాన్ మందిరం వద్ద పాండురంగడి ఆలయ సన్నిధిలో పిల్లలు ఎంతో ఆనందోత్సవాలతో ఉట్టిని



కొట్టడం జరిగింది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రుక్మిణి పాండురంగని తీర్థప్రసాదాలను స్వీకరించారు, అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

# న్యూ డెమోక్రసీ పార్టీ నుంచి బి ఆర్ ఎస్ పార్టీలో చేరికలు

## కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే హరిప్రియ నాయక్



**టేకులపల్లి ఆగస్టు 16 శుభ తెలంగాణ :**టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన 25 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భానోత్ లక్పతి, బండారి శ్రీను, నాన బాల బిక్షం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఇస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కష్టపడే వారికి ప్రతి స్థాయిలో గుర్తింపు ఉంటుందన్నారు . బిఆర్ఎస్ పార్టీ అందరికీ అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు శ్రీరామరక్షగా ఉన్నాయన్నారు...ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమంలో ముందంజలో ఉందని బిఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారని ఇతర పార్టీలకు తెలంగాణలో తావులేదని గమనించే పలు పార్టీల నేతలు వలసలు వస్తున్నట్లు వారు తెలిపారు

బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు ఈర్ల సోమయ్య, సింగబోయిన నాగరాజు, నాన బాల లింగయ్య, బాసన బోయిన రమేష్, బండారి నరసయ్య,బింశి వెంకటేశ్వర్లు, తదితరులు చేరారు

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# బహుజన రాజ్యాధికార యాత్ర గోడపత్రికను విడుదల చేసిన బీఎస్పీ ...

## బీఎస్పీ.దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర కృష్ణ జాంభవ్



**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల కేంద్రంలోని బీఎస్పీ ముదిగొండ మొగులయ్య ఆధ్వర్యంలో స్థానిక డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పల్లె పల్లెకు బీఎస్పీ ప్రగతి భవన్ కు ఆర్ఎస్పి యాత్రకు సంబంధించి గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు నియోజకవర్గం ఇంచార్జి ఎర్ర కృష్ణ జాంభవ్ నియోజకవర్గం అధ్యక్షులు రామావత్ రమేష్ నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 26 నుండి దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలకు భరోసా కల్పించడానికి, మహనీయుల ఆశయాలు సాధించడానికి, వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా యాత్ర కొనసాగుతుంది అని తెలిపారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు గారి త్యాగాన్ని ప్రజలకు వివరించి, ఆర్ఎస్పి ని తెలంగాణ రాష్ట్రనికి ముఖ్యమంత్రి చేయాలని కొనసాగుతుంది అని తెలిపారు. ఈ యాత్ర దాదాపు నియోజకవర్గం వ్యాప్తంగా 90రోజులు కొనసాగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపధ్యక్షులు వరాల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ప్రకాష్ స్వేరో, చింతపల్లి మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య, సీనియర్ స్వేరో నాయకులు నల్ల ప్రసాద్, నరసర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల శ్రీకాంత్, బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన చంటి రాహుల్ కిరణ్



**శుభ తెలంగాణ :ఆగస్టు 17 రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని ఇందుర్ గ్రామంలో ఇటీవల మరణించిన కక్కెరవాడ సమ్మయ్య, మాజీ సర్పంచ్ మాణిక్యం, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు మరణం విషయం తెలుసుకోనీ బుధవారం వారి నివాసానికి వచ్చి, వారి చిత్రపటాలకు పూలమాలవేసి, నివాళులర్పించారు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్ గారు మృతుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని పరామర్శించారు, ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ అధ్యక్షులు బస్వరాజ్ పటేల్, ప్రధాన కార్యదర్శి శంకర్, జడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ విట్టల్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్ధన పాటిల్, ఎంపీటీసీ మహంకాళి, వివిధ గ్రామ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# "త్వరలో 'విశ్వకర్మ యోజన" పథకం కేంద్రం ఆధ్వర్యంలో అమలు

**77వ స్వతంత్ర వేడుకలలో ప్రధాని మోదీ ప్రకటన**
**హర్షం వ్యక్తం చేస్తున్న తొర్రూరు విశ్వబ్రాహ్మణ సంఘం మరియు రామగిరి బాస్కరాచారి**

**శుభ తెలంగాణ :**విశ్వకర్మ జయంతి ని పురస్కరించుకొని వచ్చే నెలలో విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించనున్నట్టు భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రకటించారు. భారత 77వ స్వతంత్ర దినోత్సవాన్ని ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఎర్రకోట పై మువ్వన్నెల పతాకాన్ని ప్రధాని ఎగురవేసిన తర్వాత ప్రసంగించారు. తన ఉపన్యాసంలో ప్రధానంగా తమ చేతి వృత్తులతో అనాదిగా దేశానికి ఎంతో సేవ చేసిన విశ్వకర్మ ల సంక్షేమం కోరుకుంటూ విశ్వకర్మ యోజన పథకాన్ని జాతీయ స్థాయిలో అమలు చేయనున్నట్టు ప్రకటించారు. వచ్చే విశ్వకర్మ జయంతి నుండి ఈ పథకం అమలవుతుందని చెప్పారు. ముఖ్యంగా విశ్వకర్మ యోజన క్రింద విశ్వ బ్రాహ్మణ సహా ఇతర చేతి వృత్తి పనుల వారినీ ఆదుకోనున్నట్లు తెలిపారు.

# బ్లాక్ అండ్ వైట్ ఫోటోలోనూ మతిపోగొట్టేసిన శ్వేత అందాలు..!

మంచి హిట్ కోసం ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న నటి నందితా శ్వేత. ఉదయ మ్యూజిక్ ఛానల్లో వీజేగా తన కెరీర్ను ప్రారంభించిన నందితా శ్వేత.. 2008లో కన్నడ చిత్రం 'నంద లవ్స్ నందిత' చిత్రంతో కథానాయిక అయ్యారు. ఆ తర్వాత టాలీవుడ్ లోకి అడుగుపెట్టారు. మొదటి సినిమా ఎక్కడికి పోతావు చిన్నవాడలో నిఖిల్ సరసన నటించి అదరగొట్టింది. ఈ మూవీ బాగానే క్లిక్ అయినప్పటికీ నందిత నటనకు మంచి మార్కులు పడినప్పటికీ ఆమె మళ్లీ చెప్పుకోదగిన ఛాన్సులు రాలేదు. మధ్యలో అర కొర అవకాశాలు వచ్చినా అవి పెద్దగా ఆకట్టుకోలేదు. అయినా ఆమె ఏ మాత్రం వెనక్కి అడుగువేయకుండా తనను తాను నిరూపించుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. తాజాగా ఆమె హిడింబ అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. నందిత శ్వేత హీరోయిగా నటించిన ఈ సినిమాలో అశ్విన్ బాబు హీరోగా నటించారు. ఈ చిత్రం ఈ నెల 20వ తేదీన థియేటర్స్ లోకి రానుంది. కాగా ప్రస్తుతం ఈ మూవీ పైనే నందిత ఆశలన్నీ పెట్టుకుంది. ఈ మూవీ ప్రమోషన్స్ లోనూ ఆమె చురుకుగా పాల్గొంటున్నారు. ఇదొక థ్రిల్ జోనర్ మూవీ అని తెలుస్తోంది. ఈ మూవీకి ముందు నందిత బుల్లి తెరపై కూడా సందడి చేశారు. ఓ పాపులర్ ఛానెల్ లో డ్యాన్స్ షోకి కొంత కాలం జడ్జిగా వ్యవహరించారు. ఇదిలా ఉండగా నందిత సోషల్ మీడియాలోనూ చురుకుగా ఉంటారు. ఆమెకు కేవలం ఇన్ స్టాగ్రామ్ లో 1.1 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. ఆమె తరచూ తన ఫోటోలను షేర్ చేస్తూ అభిమానులకు ట్రీట్ ఇస్తూ ఉంటారు. తాజాగా బ్లాక్ అండ్ వైట్ లో ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. ఫోటో బ్లాక్ అండ్ వైట్ ఫోటో అయినా ఆమె అందాలు మరింతగా హైలెట్ అయ్యాయి. గతంలోనే ఇంతకంటే గ్లామరస్ లుక్స్ లో కనిపించిన అమ్మడు ఇప్పుడు మరింత అందంగా ఉందని అంగున్నారు.. చీరకట్టులో చాలా అందంగా కనిపిస్తున్నారు అని ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. గోడ మీద వాలి ఏదో ఆలోచిస్తున్నట్లుగా ఆ ఫోటో ఉండటం విశేషం. ఈ ఫోటోలు ఇప్పుడు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.



## నుష్రత్ భరుచ్చా యొక్క సిజ్లింగ్ క్లిక్‌లు



## రష్మి గౌతమ్ అద్భుతమైన లుక్స్



# జవాన్.. అసలైనోళ్ళకు ఎక్కుతుందా?



సినిమా ఇండస్ట్రీలో ఎన్నో మార్పులు వచ్చాయి. సినిమాలన్నీ పాన్ ఇండియా రేంజ్ లో రూపొందుతున్నాయి. దర్శకనిర్మాతలు కూడా తమ చిత్రాలను పాన్ ఇండియా ప్రేక్షకులకు రీచ్ అవ్వాలని ఇతర భాషల్లోని నటులను తమ చిత్రాల్లోకి తీసుకుంటున్నారు. అలా ఇప్పుడు ఒకే చిత్రంలో రెండు మూడు భాషలకు సంబంధించిన నటులు ఉంటున్నారు. కానీ బాలీవుడ్ స్టార్ హీరో షారుక్ నటిస్తున్న జవాన్ మాత్రం వేరు. కేవలం తమిళుల మట్టి వాసన కనిపిస్తోంది. రీసెంట్ గా రిలీజైన పవర్ ఫుల్ ట్రైలర్ అంతా వాళ్లతోనే నిండిపోయింది. ఈ సినిమా కోసం తమిళ యాక్టర్స్ టెక్నీషియన్స్ నే తీసుకున్నారు. హీరోయిన్ గా నయనతార నటించింది. ప్రతినాయకుడిగా విజయ్ సేతుపతి కనిపించింది. అతిథి పాత్రలో విజయ్ దళపతి ఉన్నారు. కామెడీ రోల్ లో యోగి బాబు నటించారు. అనిరుధ్ సంగీతం అందించారు. అలా వీరందరూ తమిలులే కావడం విశేషం. ఒక్క దీపికా పదుకొణె మాత్రమే హిందీ హీరోయిన్. అయితే మొత్తం తమిళ ఫ్లేవరే ఉండటాన్ని.. నార్త్ ఆడియెన్స్ రిసీవ్ చేసుకుంటారా అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. అయితే ఈ విషయంపై మాత్రం షారుక్ ధీమాగా కనిపిస్తున్నారు. ఎందుకంటే ఈ సినిమాకు మెయిన్ అట్రాక్షన్ ఆయనే. ఇప్పటికే బాద్ షా.. పఠాన్ వంటి బిగ్గెస్ట్ హిట్ తో ఫుల్ జోష్ లో ఉన్నారు. ఆయన్ను చూసేందుకు అక్కడి అభిమానులు సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాబట్టి ఎటువంటి సమస్య ఉండదు. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు వస్తాయి. అందుకే షారుక్ మెయిన్ ఫోకస్ సౌత్ ఇండస్ట్రీ పై పెట్టారు. అందులో భాగంగానే తొలి ప్రయత్నంగా తమిళ దర్శకుడు అట్లీతో సినిమా చేశారు. అలాగే విజయ్ సేతుపతి నయన తార సౌత్ లోని అన్ని ఇండస్ట్రీలలోనూ పాపులరే. అందుకే ఈ సినిమా కోసం తమిళులనే ఎంచుకున్నారు షారుక్.

ఇకపోతే.. ఇప్పటికే బాహుబలి కేజీయఫ్ కాంతార ఆర్ఆర్ఆర్ పొన్నియిన్ సెల్వన్ వంటి చిత్రాలను ఇప్పటికే నార్త్ ఆడియెన్స్ బాగా ఆదరించారు. అందులోని నటీనటులు కూడా వారికి బాగానే చేరువయ్యారు. కాబట్టి వారు సౌత్ యాక్టర్స్ ను బాగానే రిసీవ్ చేసుకుంటున్నారని ఇప్పటికే అర్థమైపోయింది. కాబట్టి జవాన్ ను వాళ్లు రిసీవ్ చేసుకోవచ్చు. ఇక కథ కూడా వర్కౌట్ అయితే సినిమా బ్లాక్ బాస్టర్ హిట్టే. తాజాగా షారుక్.. సినిమా ప్రమోషన్స్ లో భాగంగా అభిమానులు నెటిజన్లుతో కలిసి చాట్ సెషన్ నిర్వహించారు. అభిమానులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అలానే ఓ సర్ ప్రైజ్ కూడా ఇచ్చారు. గుండు లుక్ లో ఉన్న క్రేజీ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఇందులో ఆయన చేతిలో గన్ పట్టుకుని ఫుల్ మాస్ గా కనిపించారు. ఇది కూడా అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. సినిమా ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబరు 7న రిలీజ్ కానుంది.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com